జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం
శనివారం | 3 | మే | 2025 ◆ పేజీలు : 4

### 70 లక్షల మొక్కలు నాటడమే...
# వన మహోత్సవ లక్ష్యం

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం కలెక్టరేట్, మే 2, ప్రజాజ్యోతి:** 2025-26 వన మహోత్సవంలో భాగంగా 70 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో వనమహోత్సవం పై ఐటీడీఏ పీవో రాహుల్, అటవీశాఖాధికారి కృష్ణ గౌడ్ తో

మిగతా 2 లో...



# సింగరేణి ఉద్యోగాల గనిగా మారాలి

- నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే మా లక్ష్యం
- జూన్ 2న రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు పత్రాల అందజేత
- సింగరేణి ఉజ్వల భవిష్యత్తు శ్రమతో కూడిన అడుగులు పడాలి
- ఇతర రంగాల్లోకి సింగరేణి విస్తరణ
- సింగరేణి కారుణ్య ఉద్యోగ నియామకాల్లో వయో పరిమితి పెంపు లబ్ధిదారులకు
- ఉద్యోగ పత్రాల అందజేత కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**కొత్తగూడెం సింగరేణి, మే 02, ప్రజాజ్యోతి :** 13 దశాబ్దాల చరిత్ర ఉన్న సింగరేణి కాలరీస్ ఇక ముందు కూడా అభివృద్ధి పథంలో ముందుకు పోతూ కేవలం బొగ్గు గని గానే కాక వేల మందికి ఉపాధి చూపే ఉద్యోగాల గనిగా రూపుదిద్దుకోవాలని, ఆ దిశగా కార్మికులు, అధికారులు సమష్టిగా కృషి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ,ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు కోరారు. మన ముందు తరాల వారు ఆరోగ్యంగా, ఆర్థికంగా బలమైన సింగరేణి సంస్థను మనకు అందించారని, మనం కూడా మన వారసులకు ఉజ్వల సింగరేణిని అందించకపోతే భావి తరాలకు తీరని నష్టం చేసిన వాళ్లం అవుతామని హెచ్చరించారు. సింగరేణి అభివృద్ధిలో కింది ఉద్యోగి నుంచి సీఎండీ వరకు అందరికీ సమాన బాధ్యత ఉంటుందని, సంస్థ ప్రయోజనాల దృష్ట్యా కఠినమైన

మిగతా 2 లో...




### మే 5 నుంచి 20 వరకు జిల్లాకు
# ఒక మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహణ

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- మే నెల చివరి వరకు ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి
- భూ సేకరణ జరిగిన భూముల వివరాలు అప్ డేట్ చేయాలి
- నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు
- అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం కేటాయించాలి

2 లో...

# సోలార్ ప్లాంట్ లో కాపర్ చోరీ


- ఇల్లందు నుంచి అమ్మేందుకు తరలింపు
- సమాచారం మేరకు పట్టుకున్న సింగరేణి సెక్యూరిటీ
- రూ. 5 లక్షల కాపర్ స్వాధీనం
- కారేపల్లి పోలీస్ స్టేషన్ కు తరలింపు
- ఫిర్యాదు చేసిన సింగరేణి అధికారులు


ప్రజాజ్యోతి
సోలార్ ప్లాంట్ లో
కాపర్ కేబుల్ చోరీ!
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం ● గతంలో అనేక దొంగతనాలు ● పోలీసులకు ఫిర్యాదు చేసిన అధికారులు ● ఆగని చోరీలు ● తెలివిగా చోరీలకు పాల్పడుతున్న దుండగులు ● ఏలాంటి క్లూస్ దొరకకుండా జాగ్రత్తలు

సింగరేణి సంస్థ ఆర్థికంగా మరింత బలోపేతం అయ్యేందుకు కొన్ని ఏరియాలలో రూ. కోట్ల వ్యయంతో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా 2021వ ఇల్లందు ఏరియాలో 39 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ను ప్రారంభించారు. సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభమైనప్పటి నుంచి సోలార్ ఉత్పత్తి సజావుగానే వస్తుంది. కానీ ఆ ప్రాంతంలో వరుస చోరీల వల్ల సంస్థ, అధికారులు కొంత ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తుంది.

ఇల్లందు, ప్రజాజ్యోతి

సంస్థ ఇల్లందు ఏరియాలో రూ. కోట్లతో ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ ప్లాంట్ లో పలు సార్లూ దొంగతనాలు జరిగి కాపర్ కేబుల్ చోరీ





**ఇల్లందు, మే 2, ప్రజాజ్యోతి :** సింగరేణి

మిగతా 2 లో...

# ప్రజాజ్యోతి ఎఫెక్ట్
## వృధాగా పోతున్న నీరు కథనంపై స్పందన

- స్పందించిన మున్సిపల్ అధికారులు
- ప్రజాజ్యోతి దినపత్రికకు అభినందనలు తెలియజేస్తున్న పాల్వంచ పట్టణ ప్రజలు


ప్రజాజ్యోతి
పాల్వంచ మున్సిపాలిటీలో...
వృధాగా పోతున్న నీరు
- పట్టించుకోని మున్సిపాలిటీ అధికారులు
- ఫోన్లు చేసిన స్పందించని మున్సిపాలిటీ అధికారులు
- సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక సతమతమవుతున్న పాల్వంచ పట్టణ ప్రజలు
- కలెక్టర్ ఆదేశాలు పాల్వంచ మున్సిపాలిటీ అధికారులకు పట్టవా...

2 లో...

**పాల్వంచ(రూరల్), మే 02, ప్రజాజ్యోతి:** అల్లూరి సెంటర్ కేటిపిఎస్, కిన్నెరసాని, పాండురంగాపురం మూడు దారుల ప్రధాన చౌరస్తాలో పైప్ లైన్ లీకై వృధాగా పోతున్నటువంటి నీటిని చూసి ప్రజాజ్యోతి గత నెల 26 , 28వ తేదీ ప్రజాజ్యోతిలో కథనం ప్రచురించడం వలన అధికారులు స్పందించి

మిగతా 2 లో...



## 70 లక్షల మొక్కలు నాటడమే వన మహోత్సవ లక్ష్యం



(మొదటి పేజీ తరువాయి...)

కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పచ్చదనం పెంచాలని లక్ష్యంతో ప్రభుత్వం ఏటా మొక్కలు పెంచే కార్యక్రమాన్ని చేపడుతుందని, దీనిలో భాగంగా అన్ని శాఖలకు లక్ష్యాలను నిర్దేశించారు. ఈ ఏడాది వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా రైతులకు, ఇంటి ఆవరణ, రహదారుల వెంట, కెనాల్ బండ్ ప్లాంటేషన్ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అత్యధికంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖకు 30 లక్షల మొక్కలు, టీ జి ఎఫ్ డి సి శాఖకు 12 లక్షల మొక్కలు, అటవీశాఖ 10 లక్షలు, సింగరేణి 10 లక్షలు, ఉద్యానవన శాఖ 5.7 లక్షలు, వ్యవసాయ శాఖ 5 లక్షలు, ఇరిగేషన్ 2 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యాలను నిర్దేశించారు. వన మహోత్సవంలో భాగంగా నాటే మొక్కలు ఎక్సైజ్ శాఖ అధికారులు తాటి ,ఈత చెట్లను నాటాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు మునగ మొక్కలు, అటవీశాఖ వెదురు మొక్కలు, విద్యాశాఖ అధికారులు అన్ని పాఠశాలల్లో ఔషధ మొక్కలు అయినటువంటి తులసి, కరివేపాకు, ఉసిరి, మునగ ,వెలగ మొక్కలను నాటాలన్నారు. ఇరిగేషన్ అధికారులు జిల్లావ్యాప్తంగా ఉన్న కెనాల్ బండ్ ప్లాంటేషన్ లో సుబాబులు , వట్టివేర్లు మొక్కలు నాటాలన్నారు. ఆసక్తి గల రైతులకు అటవీ శాఖ నర్సరీలలో టేకు, ఎర్రచందనం , వెదురు మొక్కలు అందుబాటులో ఉన్నాయని అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ తెలిపారు. అన్ని శాఖల అధికారులు వారికి నిర్దేశించిన లక్ష్యాలను సాధించటానికి ఖచ్చితమైన ప్రణాళికను రూపొందించుకోవాలని, వారికి కావలసిన మొక్కలను గ్రామీణ అభివృద్ధి సంస్థ నర్సరీ నుండి తీసుకోవాలన్నారు. వన మహోత్సవంలో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటేందుకు స్థలాలు గుర్తింపు, గుంతల త్రవ్వకం చేపట్టాలన్నారు. మొక్కలు నాటడం తో పాటు మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి కిషోర్, ఇరిగేషన్ ఈ ఈ అర్జునరావు, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి తిరుపతయ్య, లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ ప్లాంట్ లో కాపర్ చోరీ

(మొదటి పేజీ తరువాయి...)

జరిగిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. దింతో కారేపల్లి పోలీసులకు అనేక ఫిర్యాదులు చేసినట్లు సింగరేణి అధికారులు పేర్కొంటున్నారు. అదేవిధంగా సుమారు 2 నెలల క్రితం మరల సోలార్ విద్యుత్ ప్లాంట్ లో కాపర్ కేబుల్ చోరి జరిగింది. చోరి జరిగిన కాపర్ ఇల్లందులోని ఓ వ్యాపారికి విక్రయించారు. సదరు వ్యాపారి ఖమ్మంలో ఆ కాపర్ కేబుల్ ను అమ్మేందుకు ఓ వాహనంలో తరలిస్తున్నట్లు సింగరేణి సెక్యూరిటి అధికారులకు పక్కా సమాచారం రావడం సెక్యూరిటి స్పెషల్ టీమ్ ఖమ్మం వెళ్లి రూ. 5 లక్షల విలువైన కాపర్ కేబుల్, వాహనాన్ని కారేపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. కాగా సింగరేణి అధికారులు ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు కారేపల్లి పోలీసులు తెలిపారు.

## ప్రజాజ్యోతి ఎఫెక్ట్

(మొదటి పేజీ తరువాయి...)

జెసిపి పెట్టి నీరు వృధాగా పోకుండా పైప్లైన్ పనులను చేపిస్తున్నారు. ఇలాంటి కథనాలు వేయడం వల్ల త్వరితగతిన అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికై చర్యలు తీసుకున్నారు. పాల్వంచ ప్రజలు ప్రజాజ్యోతి పత్రికను అభినందించారు. ఈ సందర్భంగా పాల్వంచ ప్రజలు మాట్లాడుతూ పాల్వంచ ప్రజలకు అవసరమైనటువంటి పనులు చేసినటువంటి ప్రజా జ్యోతి కి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా పత్రికల్లో రాజకీయ పార్టీల గురించి కాకుండా ఇలా ప్రజలకు అవసరమైనటువంటి కథనాలు, ప్రజల ఇబ్బందులను గురించి రాయడం వల్ల ప్రజల అవసరాలు, ఇబ్బందులను తొలగించిన వారవుతారని, పత్రికకు సమాజంలో ఒక గౌరవప్రదమైన విలువలతో కూడిన అభిప్రాయం ఉంటుందని వారు అన్నారు. ప్రతి అక్షరం ప్రజల కోసం, ప్రతి కథనం ప్రజల బాగు కోసం అదే ప్రజాజ్యోతి పత్రిక అనేలా ఉండాలని వారు కోరుతున్నారు.

# సింగరేణి ఉద్యోగాల గనిగా మారాలి

(మొదటి పేజీ తరువాయి...)

నిబంధనలు అమలు చేస్తూ ముందు కెళ్లాలని స్పష్టం చేశారు. ఉద్యోగులకు కష్టంగా ఉంటుందని ఉదాసీనంగా వ్యవహరించడం వల్ల రాబోయే రోజుల్లో ఇబ్బందుల పాలవుతామని, నిబంధనలతో, శ్రమతో కూడిన అడుగులు వేయాలన్నారు. శుక్రవారం మహాత్మాజ్యోతిరావ్ పూలే ప్రజా భవన్ లో ఆయన సింగరేణి కారుణ్య నియామకాల వయో పరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచడం వల్ల లబ్ధి పొందిన వారసులకు ఉద్యోగ నియామక పత్రాలు అందించే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కారుణ్య ఉద్యోగాలలో గరిష్ట వయోపరిమితిని 35 నుంచి 40 సంవత్సరాలకు పెంచాలని కార్మికులు, కార్మిక సంఘాలు కోరిన ఎదుట దీనిపై తక్షణమే మానవతా దృక్పథంతో స్పందించి అంగీకరించామని, దీనివల్ల 35 సంవత్సరాల వయో పరిమితి దాటిన అనేక వందల మందికి ఉద్యోగాలు లభించే అదృష్టం దక్కిందన్నారు. నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమన్నారు. సింగరేణి సంస్థ నేడు పోటీ మార్కెట్లో ఇతరులతో పోటీపడి నిలవాల్సిన పరిస్థితి ఉందని అన్నారు.



సింగరేణిని ఇతర రంగాల్లోకి, ఇతర రాష్ట్రాల్లోకి కూడా విస్తరిస్తున్నామని, ఈ ప్రణాళికలు విజయవంతం కావాలంటే ప్రతీ ఒక్కరూ శ్రమ శక్తిని చాటాలన్నారు. కొత్తగా ఉద్యోగంలో చేరిన సింగరేణి వారసులు తేలికపాటి ఉద్యోగం కోసం విఫల ప్రయత్నాలు చేయకుండా, ఇచ్చిన పనిని సమర్థంగా నిర్వహిస్తూ కంపెనీ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. అదే సమయంలో తమ ప్రభుత్వం రాష్ట్రంలో నిరుద్యోగులకు పెద్ద ఎత్తున స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో 9 వేల కోట్ల రూపాయలతో చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు రాష్ట్ర అవతరణ దినం జూన్ 2వ తేదీన పత్రాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఇది లక్షల మందికి ఉపాధి లభించే బృహత్ పథకంగా అమలు చేయనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి వ్యాప్తంగా సడలించిన వయోపరిమితి ద్వారా కారుణ్య నియామకం పొందిన 21 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. సంస్థ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, దేశంలో ఎక్కడా లేనివిధంగా వయోపరిమితి సడలింపుకు అంగీకరించి, అనేక కుటుంబాల్లో వెలుగు నింపిన రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ఉప ముఖ్య మంత్రికి, ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. గుర్తింపు కార్మిక సంఘం జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్ మాట్లాడుతూ వయో పరిమితిని 35 నుంచి 40 సంవత్సరాలకు పెంచడం ఒక సంచలనాత్మక నిర్ణయం అని, దీనిపై తాము రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఉద్యోగంలో చేరిన యువత కష్టపడి పనిచేస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని, గైర్హాజరీలకు పాల్పడవద్దని సూచించారు. ప్రాతినిధ్య కార్మిక సంఘం ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ , రాష్ట్ర కనీస వేతనాల సలహా సంఘం చైర్మన్ బి.జనక్ ప్రసాద్ మాట్లాడుతూ దేశం లో ఎక్కడాలేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంక్షేమానికి సహకరిస్తుందని, కాంట్రాక్టు కార్మికులకు కూడా 5000 రూపాయల బోనస్ చెల్లించడం జరిగిందన్నారు. దేశంలో ఏ బొగ్గు సంస్థల్లో లేని విధంగా సింగరేణిలో వయో పరిమితిని 40 ఏళ్లకు పెంచడం కూడా ఇక్కడ నే సాధ్యమైంది అన్నారు. గతంలో ఏ రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి కృషి చేయని విధంగా భట్టి విక్రమార్క మల్లు సంస్థ అభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. ఆయన ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో మరో ఆరు గనులు.. 20వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డైరెక్టర్ (పి అండ్ పి, పర్సనల్) కె.వెంకటేశ్వర్లు, అధికారుల సంఘం అధ్యక్షులు లక్ష్మీపతి గౌడ్ , జీఎం (పర్సనల్) ఐఆర్, పీఎం కవిత నాయుడు పాల్గొన్నారు.

## మే 5 నుంచి 20 వరకు జిల్లాకు ఒక మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహణ

**కొత్తగూడెం కలెక్టరేట్, మే 2, ప్రజాజ్యోతి :** భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు, నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఈ నెల 5 నుంచి మే 20 వరకు పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లా లలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచించారు. జూన్ 2 వరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై ప్రజల నుంచి 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. భవిష్యత్తులో జరిగే రాష్ట్రవ్యాప్త రెవెన్యూ సదస్సులు సుమారు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. పట్టాలు ఉండి పొజిషన్ లో లేని దరఖాస్తులను కూడా పరిశీలించాలని అన్నారు. హై కోర్టు నుంచి అనుమతి రాగానే సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాలని, దీనికి అవసరమైన కార్యాచరణ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భూ సర్వే కు సంబంధించిన సమస్యలు, ఆర్.ఎస్.ఆర్ ఎక్సస్ సమస్యలు పరిష్కరించాలని, భూ సేకరణ కింద ప్రభుత్వం సేకరించిన భూముల రికార్డులు అప్ డేట్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. మే నెల చివరి వరకు రెవెన్యూ సదస్సులు వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా పరిష్కారం చూపాలని మంత్రి పేర్కొన్నారు. గతంలో పంపిణీ చేసిన అసైన్డ్ భూముల పట్టాలు ఎవరైనా విక్రయిస్తే ముందు ఆ పట్టాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు చేసిన వారు భూమి లేని నిరుపేద లైతే ప్రభుత్వం చర్చించి ఎంత భూమి క్రమబద్ధీకరించాలి అనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అటవీ భూముల వివాదాల పరిష్కారానికి కూడా కృషి చేయాలని అన్నారు. ప్రశ్న పత్రాలు స్టోర్ చేసే స్ట్రాంగ్ రూం వద్ద సిసిటివి ఉండాలని, పోలీస్ బందోబస్తుతో పరీక్ష కేంద్రాలకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల గేటు మధ్యాహ్నం 1.30 గంటలకు మూసి వేయాలని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా చెక్ చేసిన తర్వాత మాత్రమే పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించాలని, బయోమెట్రిక్ అటెండెన్స్ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అర్బన్ పీఎం ఆవాస్ యోజన కింద లక్షా 13 వేల ఇండ్లు మంజూరయ్యాయని, ప్రతి నియోజకవర్గ పరిధిలోని పట్టణ ప్రాంతాలలో కనీసం 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని మంత్రి అన్నారు. పి.ఎం.ఎల్.ఏ పోర్టల్ లో లబ్ధిదారుల ధ్రువీకరణ ఆధార్ నెంబర్ లతో పూర్తి చేయాలని, దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు మొదటి విడత కింద 700 కోట్ల పైగా నిధులు వస్తాయని అన్నారు. 600 చదరపు గజాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మిస్తే మనకు కేంద్ర ప్రభుత్వం నిధులు రావని, లబ్ధిదారులకు వివరించి రెండవ దశలో 600 చదరపు గజాల లోపు కట్టేలా చూడాలని అన్నారు. పైలెట్ గ్రామాలలో మనం మంజూరు చేసిన 51 వేల ఇందిరమ్మ ఇండ్లలో ఇప్పటివరకు 10 వేల ఇంటి నిర్మాణాలు మాత్రమే ప్రారంభమయ్యాయని, 2019 ఇండ్లు బేస్మెంట్ పూర్తి చేసుకుంటే ఇటీవలే లక్ష రూపాయలు విడుదల చేశామని, ఇంటి నిర్మాణాలలో పురోగతి రావాల్సిందేనని, కలెక్టర్లు హౌసింగ్ శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. హౌసింగ్ కోసం ప్రత్యేకంగా ప్రతి మండలానికి అసిస్టెంట్ ఇంజనీర్లను ప్రభుత్వం కేటాయిస్తుందని అన్నారు. ప్రతిరోజు ఇంచార్జి మంత్రులతో సమన్వయం చేస్తూ అర్హుల జాబితా ప్రకటించి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలని, మే 10వ తారీఖు లోపు పూర్తి స్థాయిలో ఇండ్లు గ్రౌండ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద వార్త పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజెండర్ జారీ చేయాలని అన్నారు. రాష్ట్రంలోనే 24 జిల్లాల పరిధిలో 190 పరీక్షా కేంద్రాలలో నీట్ ప్రవేశ పరీక్ష జరుగుతుందని , 72 వేల 507 అభ్యర్థులు పరీక్షలు హాజరయ్యే అవకాశం ఉందని అన్నారు. నీట్ ప్రవేశ పరీక్షకు జిల్లా స్థాయిలో చేస్తున్న ఏర్పాట్ల గురించి అభ్యర్థులకు తెలిసే విధంగా పత్రికల, మీడియా ద్వారా ప్రచారం కల్పించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ముందుగానే చేరుకు నేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పేదలకు ప్రభుత్వం అందించే శాశ్వత ఆస్తి ఇందిరమ్మ ఇండ్లని, ఇది ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మమైన కార్యక్రమం అని, అర్హుల జాబితా ఎంపిక చేయడం చాలా కీలకం అవుతుందని, అనర్హులకు పథకం అంది తే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సి.ఎస్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా మనకు సహాయం అందే విధంగా మార్గదర్శకాలను పాటించాలని సిఎస్ అధికారులకు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, క్షేత్రస్థాయిలో అధికారులు దరఖాస్తులు పరిశీలించి సంతకం చేయడం ద్వారానే లబ్ధిదా రులను గుర్తింపు చేపడుతున్నామన్నారు. పేదలలో బహు పేద వారికి మాత్రమే లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు. ఈ వీడియో సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, కొత్తగూడెం ఆర్డీవో మధు, హౌసింగ్ పీడీ శంకర్, సుజాతనగర్ తహసీల్దార్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు కృషి




**ఇల్లందు, మే 2, ప్రజాజ్యోతి :** విద్యుత్ ప్రమాదాల నివారణకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నామని కొత్తగూడెం జిల్లా విద్యుత్ ఎస్ఈ మహేందర్ తెలిపారు. జిల్లా సర్కిల్ పరిధిలో ఈనెల 1 నుండి 7 వరకు జరుగుతున్న విద్యుత్ భద్రత వారోత్సవాల్లో భాగంగా శుక్ర వారం ఇల్లందులో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ చేయవలసిన విద్యుత్ పనులను స్వతహాగా వినియోగదారులు, రైతులు చేయొద్దని సూచించారు. జీరో ప్రమాదాల నివారణ దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెగిపడిన, వేలాడుతున్న, వదులుగా ఉన్న, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాకొద్దని, అలాంటి పరిస్థితులు వస్తే సంబంధిత విద్యుత్తు సిబ్బందికి తెలియజేయాలని కోరారు. బట్టలు ఆరవేసేందుకు ప్లాస్టిక్ దండాలను ఉపయోగించాలని సూచించారు. రేకులపై నుండి వెళ్లే విద్యుత్ వైర్లను దూరంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ట్రాన్స్ఫార్మర్లు, కరెంటు స్తంభాల దగ్గరికి పశువులు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని, సెల్ ఫోన్ ఛార్జింగ్ పెట్టి తడిచేతులతో తాకొద్దని పేర్కొన్నారు. ఎండాకాలంలో కూలర్ల వద్దకు చిన్నపిల్లలు వెళ్లకుండా చూడాలని, ఎవరికైనా పొరపాటున విద్యుత్ షాక్ తగిలితే దగ్గర లోని కర్ర, ప్లాస్టిక్ లాంటి వస్తువులతో వైర్లను వేరు చేయాలన్నారు. గృహాల్లో నాణ్యమైన వైరింగ్ లేకపోవడం వలన తరచూ విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ట్రాన్స్ఫార్మర్ల వద్ద అనధికారికంగా ఫీజులు మార్చడం, రిపేర్ చేయడం ప్రమాదకరమన్నారు. అవసరమైతే విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలని కోరారు. వ్యవసాయ మోటార్లకు, గృహాలకు అతుకులు లేని సర్వీసులను ఉపయోగించాలని సూచించారు. విద్యుత్ అధికారుల పొలం బాట కార్యక్రమంలో వంగిన పోలు, లూజు లైన్లు, అవసరమైన చోట మధ్య స్తంభాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రమాదాలు నివారించడానికి నిరంతరం శిక్షణ, భద్రతా పద్ధతులను బలోపేతం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఈ రంగస్వామి, టెక్నికల్ డిఈ కృష్ణ, ఇల్లందు డిఈ కోటేశ్వరరావు, పలువురు ఏఈలు, సబ్ ఇంజనీర్లు, డాక్టర్ రవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న సహాయ కమీషనర్ ఎం.వీరస్వామి



**పాల్వంచ(రూరల్ ), మే 02,ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న కనకదుర్గ దేవస్థానము(పెద్దమ్మగుడి)కి నేడు శుక్రవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉమ్మడి ఖమ్మం జిల్లా సహాయ కమీషనర్ ఎం. వీరస్వామి కుటుంబసమేతంగా అమ్మవారిని,స్వామివారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు గావించినారు.పూజల అనంతరం వారికి దేవస్థాన అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్ర ప్రసాదం అందచేశారు.

## యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్

- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మాత్రమే
- ఎంఈఓ ఉండేటి ఆనందకుమార్



**అన్నపురెడ్డిపల్లి, మే 2, ప్రజా జ్యోతి :** అన్నపురెడ్డిపల్లి మం డల కేంద్రంలో గల ఎర్రగుంట ఉన్నత పాఠశాలలో 03-05-2025 నుంచి 17-5-2025 వరకు 15 రోజులు వేసవి శిబిరం నిర్వహించడం జరుగుతున్నది అని మండల విద్యా అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ తెలిపా రు. ఆరవ తరగతి నుండి తొమ్మి దవ తరగతి విద్యార్థులు ఈ సమ్మర్ క్యాంపులో పాల్గొనవచ్చు. స్థానిక ఎర్రగుంట పాఠశాల విద్యార్థులే కాక, వివిధ ప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ఇందులో పాల్గొనవచ్చును. ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు అనుమతి లేదు. ఈ క్యాంపులో ఆటలు, యోగ, వేద గణితం, డ్రాయింగ్, పాటలు, స్కౌట్ అండ్ గైడ్స్ చెందిన అంశాలలో శిక్షణను ఇస్తారు. రోజు ఉదయము 8గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించబడును. కావున విద్యార్థులు ఈ మంచి అవకాశాన్ని వినియోగించుకోవాలని గ్రామస్తులు, తల్లిదండ్రులు సహకరించాలని కోరుచున్నాము. వేసవి సెలవులలో సమయాన్ని వృధా చేయకుండా విద్యార్థులు కార్యక్రమాలలో శిక్షణ పొందాలని మండల విద్యాధికారి ఉండేటి ఆనంద్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా వేసవి శిక్షణ తరగతుల కరపత్రాన్ని ఆవిష్కరించారు.

## యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్

- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మాత్రమే



- ఎంఈఓ ఉండేటి ఆనందకుమార్




**అన్నపురెడ్డిపల్లి, మే 2, ప్రజా జ్యోతి :** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల ఎర్రగుంట ఉన్నత పాఠశాలలో 03-05-2025 నుంచి 17-5-2025 వరకు 15 రోజులు వేసవి శిబిరం నిర్వహించడం జరుగుతున్నది అని మండల విద్యా అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ తెలిపారు. ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులు ఈ సమ్మర్ క్యాంపులో పాల్గొనవచ్చు. స్థానిక ఎర్రగుంట పాఠశాల విద్యార్థులే కాక, వివిధ ప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ఇందులో పాల్గొనవచ్చును. ప్రైవేట్ పాఠశాల విద్యా ర్థులకు అనుమతి లేదు. ఈ క్యాంపులో ఆటలు, యోగ, వేద గణితం, డ్రాయింగ్, పాటలు, స్కౌట్ అండ్ గైడ్స్ చెందిన అంశాలలో శిక్షణను ఇస్తారు. రోజు ఉదయ ము 8గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించబడును. కావున విద్యార్థులు ఈ మంచి అవకాశాన్ని వినియోగించుకోవాలని గ్రామస్తులు, తల్లిదం డ్రులు సహకరించాలని కోరుచున్నాము. వేసవి సెలవులలో సమయాన్ని వృధా చేయకుండా విద్యార్థులు కార్యక్రమాలలో శిక్షణ పొందాలని మండల విద్యాధికారి ఉండేటి ఆనంద్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా వేసవి శిక్షణ తరగతుల కరపత్రాన్ని ఆవిష్కరించారు.

## ఈఈ సెల్ భాధ్యతలు చేపట్టిన మురళీధర్ రావు



**కొత్తగూడెం సింగరేణి, మే 02, ప్రజాజ్యోతి :** సింగరేణి పర్సనల్ విభాగం ఈఈ సెల్ కు ఏజి ఎం మురళీధర్ రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో సంస్థలోనే పనిచేస్తూ ఈఎస్ఐసీ సంస్థకు అడిషనల్ కమిషనర్ గా డెప్యుటేషన్ పై వెళ్లిన ఆయన తిరిగి స్వ సంస్థలోనే పదోన్నతితో కూడిన బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు, సిబ్బంధి, సిఎంఓఏఐ ప్రతి నిధులు , గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం యూనియన్ నాయకులు మురళీధర్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి అభినంధనలు తెలిపారు.

## వ్యక్తిపై కత్తితో దాడి

- కేసు నమోదు
- రిమాండ్ కు తరలింపు

**ఇల్లందు, మే 2, ప్రజాజ్యోతి:** సింగరేణి ఉద్యోగిగా పనిచేస్తున్న కొండూరి చిన్నపై గురువారం రాత్రి కత్తితో వలిపిరెడ్డి సందీప్ దాడి చేసిన ఘటనలో బాధితుని ఫిర్యాదు మేరకు శుక్రవారం పోలీసులు కేసు నమోదు చేసి, రిమాండ్ కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సింగరేణి ఉద్యోగ పని చేస్తున్న కొండూరి చిన్న పట్టణంలోని 14వ నెంబర్ బస్తీకి చెందిన తన సహోద్యోగి కొప్పుల కోటయ్య ఇంటికి వెళ్లి, తన ద్విచక్ర వాహనాన్ని సందీప్ ఇంటిముందు నిలిపారన్నారు. గతంలో నుంచి సందీప్, కోటయ్యకు మధ్య ఘర్షణలు ఉండడం వల్ల కత్తులతో కోటయ్యపై దాడి చేసే క్రమంలో చిన్న అడ్డురావడంతో మేడ పైభాగంలో తీవ్ర గాయలు అయ్యాయని పేర్కొన్నారు. ప్రదమ చికిత్స నిర్వహించిన అనంతరం బాధితుడు చిన్న ఫిర్యాదు మేరకు 109 బిఎన్ఎస్ సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేసి, నిందితుడిని రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు.

## వెల్ఫేర్ జిఎంగా కిరణ్ కుమార్




**కొత్తగూడెం సింగరేణి, మే 02, ప్రజాజ్యోతి :** సింగరేణి పర్సనల్ విభాగం వెల్ఫేర్ జిఎంగా జి.వి. కిరణ్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో సంస్థలోనే పని చేస్తూ ఈఎస్ఐసిర అడిషనల్ కమిషనర్ గా డెప్యుటేషన్ పై వెళ్లిన ఆయన తిరిగి స్వ సంస్థలోనే పదోన్నతితో కూడిన బాధ్యతలను చేపట్టారు. గత కొంత కాలంగా ఈ స్థానాన్ని కవితా నాయుడు అదనపు బాధ్యతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో డిప్యూటేషన్ పై వెళ్లిన కిరణ్ కుమార్ తిరిగి సంస్థలో చేరడంతో వెల్ఫేర్ జిఎం స్థానానికి పూర్తి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు, సిబ్బంధి, సిఎంఓఏఐ ప్రతినిధులు , గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం యూనియన్ నాయకులు జి.వి.కిరణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి అభినంధనలు తెలిపారు.

## మలేరియా నివారణకు రక్త నమూనాల సేకరణ



**టేకులపల్లి,మే02,ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ ఆదేశానుసారం టేకులపల్లి మండల సులానగర్ ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ కందుల దినేష్ఆధ్వర్యంలో శుక్రవారం మలేరియా ప్రభావిత గ్రామాలైన మోట్లగూడెం, జంగాలపల్లి గ్రామాలలో నివసిస్తున్నటువంటి ప్రజల రక్త నమూనా సేకరించి మలేరియా నివారణకు తీసుకోనే ముందస్తు చర్యలో భాగంగా ప్రజల్లో మలేరియా ఫార్మాసైట్ కనుకోడానికి ప్రత్యేక రక్తనమునల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సబ్ యూనిట్ అధికారి హరికృష్ణ పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తలనొప్పి చలితో కూడిన విపరీతమైన జ్వరం వణుకుడు జ్వరం తగ్గిపోయాక విపరీతమైన చెమటలు, నీరసం మలేరియా ప్రధాన లక్షణాలని పై లక్షణాలు ఉంటే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించి పరీక్షలు చేయించుకొని వ్యాధి నిర్ధారణ జరిగితే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో లభించే ఉచిత చికిత్స తీసుకుంటే ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. లేదంటే ఫ్యాల్సిపెరం మలేరియా వల్ల ప్రాణాలు కోల్పోయే పరిస్థితి వస్తుందని, అలాగే మలేరియా వచ్చిన వ్యక్తిని కుట్టిన ఆడ అనాఫిలిస్ దోమ ఆరోగ్యవంతులని కుట్టడం ద్వారా మలేరియా మిగతా ప్రజలకు కూడా త్వరితగతిన వ్యాపించే అవకాశం ఉందని, కాబట్టి ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొవాలని వారు తెలిపారు. ఇంటి పరిసర ప్రాంతాలలో నీటి నిల్వలను లేకుండా పరిశుభ్రంగా ఉంచుకొని దోమ పెరగకుండా, పెరిగిన దోమ కుట్టకుండా చూసుకోవాలన్నారు. దోమకాటు ద్వారా వచ్చే మలేరియా, డెంగ్యూ చికెన్ గున్యా, బోధకాలు మెదడువాపు , జికా వంటి వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నాగు బండి వెంకటేశ్వర్లు, ధనసరి రాంబాబు,ఇర్పా నాగలక్ష్మి, స్రవంతి,మానస, అరుణాదేవి, ఆశా కార్యకర్తలు రాంబాయి, కవిత, మంగమ్మ, శిరోమణి, వెంకటరమణ, లక్ష్మీ, నరసమ్మ, శారద, కమలా బాయి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వల్లనే దేశ వ్యాప్తంగా కులగణన

## ఎస్సీ ఉప కులాలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

- ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్యామ్




**ఇల్లందు టౌన్, మే 2, ప్రజాజ్యోతి :** షెడ్యూల్డ్ క్యాస్ట్ లోని 59 ఉపకులాలకు చట్టం ప్రకారం ఇందిరమ్మ ఇల్లు, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయాలని తెలంగాణ ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్యామ్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టం అమలులో ఉన్నందున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ మేరకు ప్రభుత్వ పథకాలలో తెలంగాణ ఉద్యమకారులకు అవకా శం కల్పించాలని పేర్కొన్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య జోక్యం చేసుకొని న్యాయం చేయాలని కోరారు. ఇల్లందు పురపాలక సంఘంలో కొందరు వార్డు స్పెషల్ ఆఫీసర్లు మాజీ వార్డు కౌన్సిలర్లతో కుమ్మక్కై ఎస్సీ లోని ఒకే కులం వారికి ఇందిరమ్మ గృహాలు కేటాయిస్తూ, మిగతా ఉపకులాలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్న వారిని పాన్ కార్డు, సిబిల్ స్కోర్ పేరుతో బ్యాంక్ అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఇదేవిధంగా వ్యవహరిస్తే ఉన్నతాధికారులతో పాటు ముఖ్యమంత్రి కి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## నేడు రాజీవ్ యువవికాసం దరఖాస్తు దారులకు ముఖాముఖిలు



**ఇల్లెందు, మే 2, ప్రజాజ్యోతి :** రాజీవ్ యువ వికాసం ఎస్సీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి నేడు ఇంటర్వ్యూ నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తెలిపారు. శుక్రవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడు తూ నేడు మామిడి చెట్ల బడి వద్ద గల మెప్మా కార్యాలయంలో బ్యాంకర్లు, అధికారుల సమక్షం లో లబ్ధిదారుల ఎంపిక నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎస్సీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈ ఇంట ర్వ్యూలకు హాజరు కావాలని తెలిపారు. అదేవిధంగా ప్రజాపాలన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను మున్సిపల్ పరిధిలోని 24 వార్డులలో 1922 మందిని గుర్తించడం జరిగింద న్నారు. అట్టి లబ్ధిదారుల్లో మొదటి విడతగా 367 మందిని గుర్తించి తుది జాబి తాను ఇల్లందు మున్సిపాలిటీలోని నోటీసు బోర్డులో ఉంచడం జరిగిందని తెలిపారు. ఎంపిక చేసిన జాబితాలో అభ్యం తరాలు ఉంటే లిఖితపూర్వకంగా మున్సిపల్ కమిషనర్ కు సమర్పించాలన్నా రు. మిగిలిన లబ్ధిదారులను దశలవారీగా తదుపరి గుర్తించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## విగ్రహ ప్రతిష్ట ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న కోరం కుటుంబం



**టేకులపల్లి, మే 02,ప్రజాజ్యోతి:** మండలంలోని కోయగూడెం గ్రామం నందు మూడు రోజులపాటు ఘనంగా గ్రామ దేవతల,బొడ్రాయి, ధ్వజ స్థంభం, ఆంజనేయ స్వామి, ముత్యాలమ్మ, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అంగ రంగ వైభవంగా నిర్వహించారు.ఈ విగ్రహ ప్రతిష్టలో భాగంగా శుక్రవారం మొదటి రోజు పూజా కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య – లక్ష్మి దంపతులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ – ఉమా దంపతులు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు.

## కాంగ్రెస్ వల్లనే దేశ వ్యాప్తంగా కులగణన

- ఇల్లందు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్



**ఇల్లందు, మే 2, ప్రజాజ్యోతి:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపి, పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వల్లనే కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కులగణన చేసేందుకు ముందుకు రావడం జరిగిందని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్, నియోజకవర్గ నాయకుడు మడుగు సాంబమూర్తిలు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జగదాంబ సెంటర్ లో ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపి, పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందరర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో భాగంగా దేశ వ్యాప్తంగా 12 రాష్ట్రాల్లో 4వేల కిలో మీటర్లకు పైగా పాదయాత్ర చేసి మతాలు, కులాలు, ప్రాంతాల ప్రజలను కలిసి, ఆయా రాష్ట్రాల సమస్యలపై పాదయాత్రను కొనసాగించడం జరిగిందని పేర్కొన్నారు. దేశవ్యాప్తం గా కులగణన చేస్తే మేలు జరుగుతుందని, దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని తెలిపారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాహుల్ గాంధీ సూచనల మేరకు ముఖ్యమంత్రి కులగణన చేయడం జరిగిందని పేర్కొన్నారు. అయితే రాష్ట్రంలో జరిగే కులగణన జరగకుండా కొన్ని రాజకీయ పార్టీలు ఎన్ని కుట్రలు పన్నిన కులగణనను పూర్తి చేయడం జరిగిందన్నారు. పార్లమెంట్ లో రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా కులగణన చేయాలని మాట్లాడడంతో కేంద్ర ప్రభుత్వం అలోచించి కులగణన చేసేందుకు కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. అన్ని వర్గాల సలహాలు, సూచనలు తీసుకోవాలని, రాజకీయాలకు అతీతంగా కులగణనను పూర్తి చేయాలని కోరారు. జమ్మూ కాశ్మీర్ లోని పహెల్గంలో పర్యాటకులపై జరిపిన దాడులలో ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో మరల ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన చట్టాలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పులి సైదులు, నియోజకవర్గ నాయకులు భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, శ్రీ హరి హర క్షేత్ర ఆలయ కమిటీ చైర్మన్ గందే సదానందం, నాయకులు జాఫర్, సుదర్శన్ కోరి, గౌస్, వార రవి, అజామ్, అంకెపాక నవీన్, సైదా మియా, చెరుకుమల్ల శంకర్, గణేష్, యండి. ఇబ్రహీం, గుండంపల్లి సతీష్, గిరి, మహమూద్, కమల్, రాజేందర్, బాధవత్ సరోజ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ప్రైవేటీకరణ ఆపాలి

- అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి
- అంగన్వాడీలు మే 20 నా దేశ వ్యాప్త సమ్మె

**పాల్వంచ(రూరల్ ), మే 02,ప్రజా జ్యోతి :** 29 కార్మిక చట్టాల అమలుకై మే 20న జరిగే వ్యాప్త సమ్మెలో అంగన్వాడీలు అందరు పాల్గొంటున్నారని. తెలంగాణ అంగన్వాడి టీచర్ & హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఐసిడిఎస్ జిల్లా అధికారులకు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా అంగన్వాడీ జిల్లా కార్యదర్శి జి. పద్మ మాట్లాడుతూ ఐసిడిఎస్ ప్రారంభమై 50 సంవత్సరాలు గడుస్తున్న ఐసీడీఎస్ ను సంస్థగతం చేయాలని సుప్రీంకోర్టు కాగు నివేదిక యూనిసెఫ్ తదితర జాతీయ అంతర్జాతీయ సంస్థలతో పాటు 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ కూడా నిర్ణయం చేసింది ఐన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని కోర్టు తీర్పులను కూడా లెక్క చేయడం లేదని అన్నారు. పైగా ఈ పథకాన్ని మొత్తం వదిలించుకునే ప్రయత్నం చేస్తుందని ప్రైవేటీకరణలో భాగంగా ఐసిడిఎస్ నిర్వీర్యం చేస్తూ ఎన్ఇపి చట్టాన్ని తెచ్చి పీఎం శ్రీ మొబైల్స్ సెంటర్స్ తదితర విధానాలను ముందుకు తెచ్చి ఐసిడిఎస్ నిర్వీర్యంచేస్తుందని అన్నారు. ఐసీడీఎస్ కు గత ప్రభుత్వం 90% నిధులు ఇస్తే బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి నిధులు తగ్గించిందని నిధులు కేవలం 60 శాతం మాత్రమే రాష్ట్రాలకు చెల్లిస్తుందని ఐసిడిఎస్ అవసరాలకు అనుగుణంగా బడ్జెట్ పెంచడం లేదని ఈ చర్యలు ఐసిడిఎస్ నిర్వీర్యం చేయడం కాద అని ప్రశ్నించారు. దేశంలో ఆకలితో పేదరికం నిరుద్యోగం ఆర్థిక అసమానతలు వేతనాలు లేకపోవడం రక్తహీనత పోషకాహార లోపం తీవ్రమవుతున్న దశలో ఐసిడిఎస్ సేవలు మరింత నిధులు పెంచాల్సినటువంటి అవసరం ఉందని అన్నారు . ఇప్పటికైనా అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఐసిడిఎస్ కు నిధులు పెంచాలని పర్మినెంట్ చేయాలని కనీస వేతన 26,000 ఇవ్వాలని ఈఎస్ఐపీఎఫ్ ఉద్యోగ భద్రత కల్పించాలని అంగన్వాడీలకు ఎటువంటి సౌకర్యాలు లేకుండా చేయడానికి తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులు రద్దు చేయాలని, పరాయోడి పాలనలో బ్రిటిష్ వారి కాలంలో కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని అన్నారు. ఈ డిమాండ్ల పరిష్కారం కోసం మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ అప్గ్రేడ్ అయిన టీచర్స్ అందరూ సమ్మెలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దొడ్డ రవి కుమార్, అబ్దుల్ నబీ, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కే సత్య, అంగన్వాడి జిల్లా ఉపాధ్యక్షులు కళావతి శైలజ తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక చట్టాల పరిరక్షణకు సమష్టి ఉద్యమాలు

- ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్



**టేకులపల్లి,మే02, ప్రజాజ్యోతి:** కార్మిక వర్గాలకు నష్టం కలిగించే కేంద్ర ప్రభుత్వ చర్యలను సమష్టి పోరాటాలతో తిప్పి కొట్టాలని కార్మిక చట్టాల రక్షణకు సమిష్టిగా పని చేద్దాం అనిఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి. ప్రసాద్ అన్నాడు. కేటిసి ఎల్ఎస్ఎన్ ఓ బి లో ఐఎఫ్టియు మే డే జెండాను ఐఎఫ్టియు ఏరియా నాయకులు భూక్య శ్రీను ఆవిష్కరించారు. అనంతరం ఐఎఫ్టియు ఏరియా నాయకులు డేగటి లాలయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ మాట్లాడుతూ చికాగో అమరవీరుల రక్త తర్పణంతో ఏరుపేక్కున్న ఎర్రజెండా వెలుగులతో సాధించుకున్న కార్మిక సంఘాల పరిరక్షణకై కార్మిక వర్గం ఉద్యమించాల్సిన అని ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి. ప్రసాద్ అన్నాడు. చికాగో పోరాటం భారతదేశ కార్మికులకు సంబంధం లేదని అది చికాగో అమరవీరులు అమెరికాకు సంబంధించినదని బిజెపి నాయకులు వ్యాఖ్యానించడం కార్మిక వర్గ దృక్పథానికి వ్యతిరేకమైనదని వారు అన్నారు. కార్మిక వర్గం పని భారంతో ఇంకా అనేక సమస్యల మూలాన విసిగి వేసారి ఉద్యమించారని వైద్య అసౌకర్యం విద్యా ఆ సౌకర్యం ఇంకా అనేక రకాల ఇబ్బందుల మూలాన ఎగిసిపడిన అసంతృప్తి వలన చికాగో నగరంలో కార్మిక వర్గం కదం తొక్కిందని ఆ కార్మిక వర్గంపై కాల్పులు జరిపి అనేక మందిని చంపారని దానికి నాయకత్వం వహించిన కార్మిక నాయకులను ఉరికంభం ఎక్కించారని అన్నారు . అలాంటి విరోచితమైన పోరాటాన్ని నేటి బిజెపి నాయకులు పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని వారు మండిపడ్డారు.ఆలోచన విధానంలో భాగంగానే బిజెపి ప్రభుత్వం సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లు గా మార్చి కార్మిక వర్గాన్ని కార్పొరేట్ దారులకు అప్పనంగా శ్రమ దోపిడికి అప్పజెప్పే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు. ట్రేడ్ యూనియన్ చట్టం గ్రాట్యుటీచట్టం వేతనాల చెల్లింపు చట్టం పీఎఫ్ చట్టం సమ్మెచేసే హక్కు ఇంకా అనేక రకాల చట్టాలు సవరణలతో కార్మిక వర్గం కొట్లాడి సాధించుకున్న చట్టాలు కాలగర్భంలో కలిసే ప్రమాదం ఉందని వారు ఆరోపించారు అన్నారు. కార్మికులను కట్టు బానిసలుగా చేసే కేంద్ర ప్రభుత్వ కుట్రలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రత్నాచారి . మాన్సింగ్,రామ,వీరన్న, గుగులోతు శ్రీను,రామదాసు తదితరులు పాల్గొన్నారు.